Regd. No. H. NL. 18

విడిప్రతి 60 పైసలు

6-11-1981 శుక్రవారం

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 52 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 45

రామా స్టీల్ ట్రేడర్స్

[హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు]

నిమ్మ తోటలవద్ద - నెల్లూరు-3.
ఫోన్: 2017, 2108.. రెసి. 1214

మావద్ద టార్‌స్టీల్, రౌండ్లు, యాంగిల్లు, పట్టాలు మరియు అన్ని రకముల ఇనుప సామానులు హోల్‌సేలుగా సరసమైన ధరలకు లభించును, వెంటనే సంప్రదించండి.

ఈ రోజే
మ్యారేజీ స్పెషల్
డిజైన్సును
—మా షోరూంలో గమనించండి—

VIMAL
A RELIANCE PRODUCT

విమల్ సిల్క్ హౌస్
రాపువీధి, నెల్లూరు, ఫోన్ : 2420

# ఉపఎన్నికలపై అంజయ్య భవిష్యత్తు?

రాష్ట్రంలో జరుగనున్న మూడు ఉప ఎన్నికలు అంజయ్య భవిష్యత్తుకు గీటురాయి అంటున్నారు. వంశపారంపర్య రాజకీయాలలో నమ్మకంగలవారు, చనిపోయిన వారిపేరిట సానుభూతితో ఓట్లు తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఉల్లిపాయల ధర పెరగడానికి, మంచినూనె ధర ఆకాశాన్నంటడానికి లోగడ జనతాపార్టీ కారణం అన్నారు. ఇప్పుడు ఎవరిని అంటారు? అదీ సమస్య.

° ° °

అంజయ్య అంటే ఎవరికీ కోపంలేదు. పైగా బోలెడు సానుభూతివుంది.. అట్టడుగు ఆర్థికస్థితినుంచి పైకివచ్చాడని కార్మిక రంగంనుంచి ముఖ్యమంత్రి అయ్యాడని సంతోషించారు. కాని అంజయ్య అది నిలుపుకోలేదు. చెన్నారెడ్డి పోకడపోయారు. అందుకు పరాకాష్ఠగా ఇప్పుడు పత్రికలపై విరుచుక పడుతున్నారు. ఢిల్లీలో ఎవరో తనకు అనుకూలించకపోతే, అమ్మధోరణి మారిపోతే. ఆకోపమంతా పత్రికలపై చూపితే ఎలా?

ఎన్. జనార్దనరెడ్డి, సరోజిని పుల్లారెడ్డి ఎం. ఎం. హాషింలను తనమంత్రిమండలి నుంచి తొలగించడానికి అమ్మ అనుమతి పొందడంలో అంజయ్య విఫలులైనట్లు రాజకీయ వర్గాలద్వారా తెలుస్తున్నది. వీరంతా తనకు వ్యతిరేకంగా కుట్రపన్నుతున్నారని అంజయ్య భయం.

ఇదిలావుండగా పి. వి. నరసింహారావు దీపావళికి హైదరాబాద్ వస్తే, అంజయ్య పోతున్నట్లే కాంగ్రెస్ (ఐ) వారు ప్రచారించారు. అంజయ్యకు వ్యతిరేకంగా పి. వి. కి చెప్పనివారు లేరు. పి. వి. అంతా విని వెళ్ళారు. ఏంచేస్తారు? తాను వచ్చింది అందుకు కాదని చెబితే ఎవరూ నమ్మరు. అక్కడ అమ్మ మాత్రం పి. వి. కి కాదుగదా మానవమాత్రులెవరికీ తనమనస్సువిప్పి చెప్పడంలేదు. అంతులేని ఘోరాలకు అమ్మ చలించకపోతే, అంజయ్యవంటి అర్భకుడిదేముంది? ఈ విషయం పి. వి. కి. బాగాతెలుసు. కాని కాంగ్రెస్ (ఐ) రాజకీయంలో పాత్రధారిగా ఆయన బోణీపెట్టక తప్పలేదు.

ఇవన్నీ అంజయ్య ఆగ్రహానికి తోడైనవి పత్రికలపై ఏడేండ్లు పరిపాలన సక్రమంగాచూసుకుంటే బాగుండేది. కాని ఎంతసేపూ, పత్రికల్లోనూ రెండుమూడు లకు తగాదాపెట్టడం, ఇద్దరిని తనచుట్టూ తిప్పుకోవడంతప్ప అంజయ్య ఎదగలేకపోయాడు. సరైన సలహాచెప్పేవారుకూ లేరు. చుట్టూ చేరినవారిని చూస్తుంటే అంజయ్యపట్ల సానుభూతిపోవడంసహజం.

° ° °

ఆరోగ్యశాఖ మంత్రి మదన్ మోహన్

—కొరవ 14వ పేజీలో

## హైదరాబాదు లేఖ

**ముగ్గురు మంత్రుల తొలగింపుకు అమ్మ అనుమతి లభించలేదట!**

★

**ఆరోగ్యశాఖమంత్రి పెందరాళే ఎందుకు నిద్రలేచినట్టు?**

★

**ఉపాధ్యాయుల బహుమతుల్లో బోగస్!**

★

**కూలిపోయిన ఆకాశసౌధం వెనుక కుంభకోణం?**

తెలుగు టాకీ స్వర్ణోత్సవ

"సినీజనత"

ప్రత్యేక సంచిక వెలువడింది

16 పేజీలు వెల : 75 పైసలు

1931 నుంచి 1981 వరకు విడుదలైన దాదాపు 2 వేల తెలుగు చిత్రాల వివరాలు, తెలుగు చిత్రసీమ రూపురేఖలను తీర్చిదిద్దిన పెద్దల జీవితవిశేషాలు, తెలుగు చిత్రపరిశ్రమ దశలను, భవిష్యత్తును విశదంచేసే పలువురు ప్రముఖుల వ్యాసాలు అసంఖ్యాకమైన ఫోటోలతో సర్వాంగ సుందరంగా వెలువడిన "సినీజనత" ప్రత్యేక సంచిక "జనత" తినపత్రిక అందించిన దీపావళి కానుక, ప్రతివారు భద్రపరుచుకొనవలసిన విశేష ఇవి. త్వరపడండి!

మేనేజరు — "జనత"
విజయవాడ.

శీతాకాలపు తగ్గింపు ధరలతో

ఆల్విన్ రెఫ్రిజిరేటర్లు

NO OTHER FRIGE QUITE LIKE IT

బాబు ఎలక్ట్రానిక్స్

నెల్లూరు -- ఫోన్ : 1212

42 సం॥ ప్రజాభిమానము పొందిన సాయినాథుని వారి అనుబంధ సంస్థ

After Successful Coaching for

A·C·S· I·C·W·A·I·
M·COM· C·A·I·I·

We are happy to start Coaching for

C.A.,

(INTERMEDIATE)

Classes from 16-11-81

for May '82 examination

M. Com., (Previous) II Batch

M. Com., (Final I Btach)

Timings at the Convenience of the employees Classes from 16-11-81

Limited Seats Contact Immediately.

P. KRISHNAMURTHY,
M. Com., I. C. W. A. I. [Inter]
Director of Studies

PHONE: 2199

DR. SARVEPALLI RADHAKRISHNAN

college of commerce

Karnala Stree (Opp. Town Hall)
NELLORE-1 A. P.

# కాంకూన్ సమావేశం సాధించిందేమిటి?

కాంకూన్‌లో (మెక్సికో, సెంట్రల్ అమెరికా, యు ఎస్ ఏ అనివిర్వాణకే కలి దేశాలకు రాజ్యం, సముద్రతీరమంత, వదల చాలా తెలుస్తుంది) ఆరుమాలంతకిరణ్యాల సమావేశమై ఏం తేల్చిరది! సువవేశం వలన సీమలకు పొందునది విషయంలో వెంటనపుసీమల ఉదారంగా మద్దతే మన ఈ ఉచ్చాలను భిన్నశ్రుతి దాని మంది దని బ్రాండ్ కమిషన్ సూచించిన మీదట ఈ సమావేశం జరిగింది. ఫలితం!

అగ్రవాదులైన మన ప్రధానమంత్రివారు తమ్ముంగా దారిద్ర్య నిర్మూలన సమస్య దర్శింపదలచినందుకూ, వృద్ధికోసం పుష్పించే సీమల పెద్దల వారలను విరే సినిమా వృద్ధిచేస్తున్న దేశాల పెద్దలు అందర్ని కష్టుండుకూ వంతోషమే, ఒకరకమైన వంత్సృప్తిని వెల్లడించారు. మనము, తైనా వారము విషయాన్ని విపులీకరించి వరలో

చండి జగన్నాథం

తెలియజేసినాము. జనసంఖ్యరీత్యా ప్రజాస్వామ్యపరి (దెమొక్రసీ) మనదేశం, కమ్యూనిజంకి (సామ్యవాదానికి) మన చోయగుదేశమైన చైనా పెద్దవి. కృశితు పరివంచనీయం (ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలోని సీమలు అనేకం ముఖ్యంగా) దీనస్థితి తొలగిపోయి, భాగ్య రాశి ఆ దేశాలలో అందరికి చేకూరవలె నంటే, అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థ న్యాయమైనదీ, నవీనమైనదీ ఏర్పడవలెనని ప్రపంచంలోని మానవతా హితైషులందరు కోరి నారు. ఈ కోర్కెను కాంకూన్ సమావేశంలో ప్రస్తావించారు. అందరు భేష్ అన్నారు. ఐనప్పటికీ అందుకనుగుణంగా సర్వసమావంలో ఏమీ కన్పించదు. ప్రస్తావన జరగడం, దానిని మెచ్చుకోవడమే అడుగు ముందుకు వేసినట్లు మనం భావించవలెనని ఆశావాదులు మనలను కోరుతున్నారు.

ఈ సమావేశంలోనే కొన్ని ప్రతిపాద నలు రాబోవువ్యవస్థకు అనుకూలంగా ఎందుకు ఆమోదయోగ్యంకాలేదు. అంటే అందులో ఒకతిరకాసు (తిరుగుడు)వున్న దట. రాజ్యాలలోకెల్లా సంపన్నమైన అగ్రరాజ్యమైన అమెరికా అధ్యక్షుడు రీగన్ ఒకమాటన్నాడు. అదేమిటంటే, చేతివృత్తిపైనే ఒక్కొక్కరిదాహం తీరుతుంది కాని దానిలేవ్వకుంటే అందరిదాహం తీరుతుంది. అందువలన, తక్కాలంగా దోసిట్లో పీడుపోసి ఒకరిదాహం తీరేమార్గం గాక, స్వయంశక్తిపై ఆధారపడి, పైకి రావలె చుకున్నవారికిసాయపడడం ధర్మం. ప్రపంచంలో, ముందరకష్టపడి తర్వాత పైకివచ్చినవారి సిద్ధాంతం ఇదే. ప్రతి దేశంలో కష్టపడి పైకివచ్చిన సంపన్నుల దోరణి ఇదే. అంతర్జాతీయంగా అది ఇప్పుడు అవలంబనీయమైనది. పూర్వం రాజ్యాలు నడిపినవారికి దోపిడిఅలవాటు ఇప్పుడా అవకాశంలేదు. వీలైనంతవరకు స్వంతలాభం చూసుకొని, వర్ధిల్లుతూ తమ

—కొరవ 10వ పేజీలో

## ఈవారం...

### మళ్ళీ విభేదాలు?

ఆంధ్రి తెలంగాణా ప్రదేశాల విషపు పాముకు, ఎన్జీవో సంఘాల పాలుపట్ట బోతున్నాయి. రెండు సంఘాలూ పరస్పరం కలహించుకొని, బహిరంగంగా పత్రికలెక్కాయి.

దశాబ్దం క్రితం ఆంధ్ర, తెలంగాణా ఉద్యమాలకు అంకురార్పణ కూడా ఎన్జీవో సంఘాల ద్వారానే జరిగింది. దాని ఫలితం మనరాష్ట్రం బాగానే అనుభవించింది. ఇప్పుడైనా ఈవిషపు మొక్కను మొక్కగానే పడిలేమేలు; మ్రానైన తర్వాత ఎవరి తరమూకాదు.

### పోలండ్ సమస్య

పోలండ్, రష్యాకు పెద్దతలనొప్పిగా పరిణమించింది. ప్రత్యక్ష హెచ్చరికను పెడచెవినబెట్టి, పోలండ్ కార్మికులు లక్షసంఖ్యలో సమ్మెకుదిగారు. పోలండ్ సరిహద్దులలో మోహరించివున్న రష్యా సైన్యంకూడా, వారిని అదుపు పెట్టలేక పోతూంది. ఆకలిమంటలు, ఆహారంకొరత పోలండ్ కార్మికులకు కమ్యూనిజం పట్ల ఏవగింపుకలిగిస్తున్నాయి. వారిని వంతృప్తి పరచడం రష్యా అధినేతలకు అలవి కావడంలేదు. ఈ అసంతృప్తి ప్రవం

—కొరవ 10వ పేజీలో


## న్యూ డీలక్స్ లాడ్జి

టూరిస్టులకు ఎదురుగా

ట్రంకురోడ్-నెల్లూరు

సరికొత్త మేనేజిమెంటుతో

ఆధునిక సౌకర్యములతో

నగరం నడిబొడ్డులో

పునః ప్రారంభం!

రైల్వేస్టేషన్, బస్టాండులకు సమీపం

మీరు నెల్లూరు వచ్చినప్పుడు

ఒక పర్యాయం విడిదిచేయండి.

కోస్తా ఆంధ్ర రాయలసీమ రైతు సోదరులకు

మా శ్రేయోభిలాషులకు ఒక శుభవార్త



అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన మా అనిల్ ఆయిల్ ఇంజన్లు ఇప్పుడు మీ చేరువలోనే లభిస్తాయి. త్వరితగతిని సేల్సు - సర్వీసు వగయిరా ఇతర సదుపాయములతో డీలర్ డిస్ట్రిబ్యూటర్స్-

### మూర్తి ఇంజనీరింగ్ కంపెని

18/592/1 సుబేదారుపేటరోడ్డు,

నెల్లూరు-524 001. ఫోన్ : 2189

వారిని సంప్రదించండి.

6 HP 8 HP & 10 HP

రెడీ స్టాకులో లభించగలవు.

— మాన్యుఫాక్చరర్స్ —

కె రసిక్‌లాల్ అండ్ కంపెని, రాజకోట.




### అపరిమితమైన మెరుపు ఉతుకులోని రహస్యం ప్రత్యేకమైన శక్తిగల సన్‌లైట్ ఉతుకు

రోజూ ఉతికే బట్టలకోసం, ఎంతకి వదలని మురికిని సహితం వదిలించే దిట్టమైన సబ్బొకటి కావాలి. కాని అది బట్టల్ని పాడుచేయకూడదు, చింపకూడదు. అదే మరి సన్‌లైట్. తరతరాలనుంచి స్త్రీలకు తెలుసు—సన్‌లైట్‌లోని ప్రత్యేకమైన ఉతికే శక్తిపైన విశేషంగా ఆధారపడవచ్చుని. దాంతో శుభ్రానికి శుభ్రం, మార్కుకాంతిలాంటి మెరుపు. మరోమాట—సన్‌లైట్,బట్టల్ని, వాటిని ఉతికే చేతుల్ని మెప్పితంగా ఉంచేలాగ చూసుకుంటుంది. మీ కుటుంబానికి అన్నిటి కన్న మెరుగైన దానినే యివ్వాలి మరి. అదే సన్‌లైట్.

## సన్‌లైట్ ఏళ్ళతరబడి లక్షలాది స్త్రీలు నమ్ముతూ వస్తున్నది

హిందుస్తాన్ లివర్ వారి విశిష్ట ఉత్పత్తి

# పోలీస్ అత్యాచారాలకు అంతూ పొంతూ లేదా?

కంచే చేను మేయడం ఈ దేశంలో సర్వసాధారణమైపోయింది. మిగతా ప్రభుత్వ యంత్రాంగాన్ని అటుంచండి; ప్రజలకు రక్షణ కల్పించవలసిన పోలీసులు విషయమే చూడండి. పోలీస్ స్టేషన్లో ఎన్ని దురాగతాలు, ఎంతటి దౌర్జన్యాలు జరిగినా ఆశ్చర్య పడవలసినవసరం లేదన్నారు. అన్ని అన్యాయాలకు అక్రమాలకు మానభంగాలకు అవి నిలయాలు. పోలీసుల అరాచకం హద్దుమీరిపోయింది. ఈ వారం నెల్లూరు జిల్లాలో జరిగిన రెండు సంఘటనలు చూస్తే, పోలీస్ ఎంత అమానుషంగా, అనాగరికంగా, అసభ్యకరంగా ప్రవర్తిస్తారో అర్థమవుతుంది. ఒక యువతి మీద దెబ్బలు కొడుతున్నారు: మరొక వృద్ధుని మరణానికి కారణమయ్యారు. ఈనాడు మహిళల్లో విచారణ, కార్యకలాపాలు మొదలుపెట్టారు. పీటికి పోలీస్ దుండగులు చేసిన అత్యాచారం చేసే వారిని ఎవరూ అడగరు.

ఇదేదో ఇటీవలి కాలంలో పోలీస్ అత్యాచారాలు మితిమీరి పోతున్నట్లు తరచు వార్తలు వినవస్తున్నాయి. మానభంగాలేనా, దౌర్జన్యాలేనా, అన్యాయాన్ని సమర్థించడమేనా, అక్రమాన్ని ప్రోత్సహించడమేనా, అసభ్యంగా వ్యవహరించడమేనా, అరాచకంగా ప్రవర్తించడమేనా....

పోలీసు పార్శ్వంలో దుర్మార్గం చేసినట్టు ఇకనైనా అర్థం చేసుకోవాలి. అందువల్ల ప్రజలకు ఆశాభావమనే విశ్వాసం పోయింది. ఏవగింపు ఏర్పడింది. రక్షణ కావలసిన సందర్భాల్లో సైతం, పోలీసును ఆశ్రయిస్తే మరి కొన్ని చిక్కులు కొని తెచ్చుకోవడం, కోరి తలనొప్పి తెచ్చుకోవడమేనని ఒక అభిప్రాయం ప్రజలలో నాటుకుపోయింది.

పోలీసులు ఇంతగా దిగజారిపోయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుండిపోతూంది. ఎప్పుడో బ్రిటిష్ పాలనలోని పోలీస్ వ్యవస్థకు కాలదోషం పట్టి దశాబ్దాలు గడిచాయి. దాన్ని సమూలంగా మార్పుచేయుండే ఈనాటి సామాజిక పరిస్థితులకు అనుగుణంగా వుండవలసిన మన ప్రభుత్వం యింతదాకా గుర్తించలేదు. పోలీసులను అదుపులో పెట్టలేకపోవడమటుంది, కనీసం అవినీతిని తొలగించడానికైనా ప్రభుత్వం పూనుకోవడం లేదు.

రోజురోజుకూ పోలీస్ అత్యాచారాలు పెరిగి, ప్రజలలో ఆందోళన కలిగిస్తున్నా, ప్రభుత్వం ఆ సంఘటనలను విడివిడిగా చూడడం, చర్యలు తీసుకోవడం తప్ప పోలీస్ వ్యవస్థకు పట్టిన జాడ్యమేమిటో తెలుసుకునే ప్రయత్నం చేయలేదు.

పోలీస్ వ్యవస్థలో సమూలమైన మార్పులు జరగనిదే ఆ శాఖ ప్రయోజనకరంగా రూపొందలేదు. ప్రజా రక్షణ అనే సామాజిక బాధ్యత తమ మీద వుందనే స్పృహ పోలీసుల్లో కల్పించడం ముఖ్యంగా జరగాలి. తాము కూడా ప్రజానీకంలో భాగమని, ప్రజలముందు సంజాయిషీ చెప్పుకోవలసినవారమని పోలీసులు భావిస్తే, యిన్ని అత్యాచారాలు, అన్యాయాలు వుండవు. అటువంటి భావన వారిలో కల్గించాలి. నేరాల దర్యాప్తులో పోలీసులు అనుసరిస్తున్న పద్ధతి మారాలి. తాము చట్టానికి అతీతులమనే భావం పోలీసుల్లో తొలగించాలి. తాము అనుమానితులతో వ్యవహరిస్తున్నా, నేరస్తులతో వ్యవహరిస్తున్నా వాళ్ళు మనుషులేనని, వారికీ కొన్ని హక్కులున్నాయని పోలీసులు మరచిపోకుండా వుంటే పోలీస్ స్టేషన్లలో దౌర్జన్యాలకు, పాశవిక చర్యలకు అవకాశం వుండదు.

పోలీసు వ్యవస్థలో మార్పు రావడమన్నది చిన్న పనికాదు. చాలా పెద్ద పనే. కాని ఆ మార్పు యిప్పటికే జరిగివుండాల్సింది. ఇప్పటికే పోలీస్ ప్రతిష్ఠ అట్టడుగు స్థాయికి చేరుకుంది. ఇప్పటికైనా దాన్ని ఉద్ధరించడానికి ప్రభుత్వం పూనుకోవలసిన అవసరం వుందని ప్రతి పోలీస్ అత్యాచార సంఘటనా హెచ్చరిస్తూంది! ★

# జనవాణి ✷

## ఆత్మకూరు బస్టాండు అధ్వాన్న పరిస్థితి!

నెల్లూరులోని బస్టాండ్లలో ఆత్మకూరు బస్టాండుకే అగ్రస్థానం. ఎన్ని బస్టాండులు వచ్చినా, దీని ప్రాముఖ్యం, ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదు ఇప్పటికీ చాలా ఆర్.టి.సి. బస్సులు ఇక్కడనుంచే బయలు దేరుతున్నాయి. వైవేలు బస్సులు సరే, పదంపట్లలో వుంటాయి.

ఇంత ప్రాముఖ్యం కల్గిన ఈ బస్టాండులో ప్రయాణీకులకు కొందరికోసం నీడలేదు. వేసవిలో బస్సులకోసం వరిగాపులుగాచే పల్లెటూరి ప్రయాణీకులు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ వుండాల్సిందే. మరి ఆడవాళ్ళు, పిల్లలు పడే బాధ వర్ణనాతీతం.

ఇంతకుముందు బస్టాండులో ఒక వత్రం వుండేది ఓటీసో, గుడిసో ఎండకు వానకు కొద్దిమందికైనా నీడనిస్తుండేది. అమాత్రం సౌకర్యమైనా ప్రయాణీకుల కెందుకుండాలనుకున్నారేమో మున్సిపాలిటీ ప్రభుత్వం దానిని విలువైనా కూలదోశారు. పాతదాని స్థానంలో కొత్తది నిర్మిస్తామని అప్పట్లో చెప్పారు. అయితే అదివమాట తప్పడం అధికారులకు అలవాటయిన విషయమేగదా; అందువల్లనే అక్కడ ఏ షెల్టరూ నిర్మితం కాలేదు. పై పెచ్చు పాసింగురూములు కట్టి అదా చేస్తున్నారు. మున్సిపాలిటీ ఆదాయం పెరిగితే ఎవరికీ అభ్యంతరం లేదు, కాని అది ప్రయాణీకుల నోటిలో మట్టికొట్టికాదు!

బస్టాండు కూడా అధ్వాన్నంగా వుంది వానలు పడితే అడుసు బురద కాలు పెట్టడానికి వీలులేకుండా వుంటుంది. ఆ బురద బస్సులు చిలకరిస్తుంటాయి. ప్రయాణీకుల మీద.

ఇంత అధ్వాన్నంగావున్న బస్టాండును వెంటనే ప్రయాణయోగ్యం చేయడం అత్యవసరం. అధికారులకసరే, ప్రజల గోడు పట్టదు, అధికార కౌన్సిలర్లయినా శ్రద్ధ వహిస్తారా?

— సింగంశెట్టి జయరామయ్య
ఇవసూరుగు

## రిటైరై మూడేళ్లయినా పెన్షన్ రాలేదు!

నేను ఉపాధ్యాయ వృత్తినుంచి 1978 జూన్ 30 తేదీన రిటైరయ్యాను, రిటైరైన ఉద్యోగుల పెన్షన్ విషయం మూడు నెలల్లో పరిష్కరించాలని ఒక జి. ఓ. వుందట. కాని నా విషయంలో మూడేళ్ళయినా పెన్షన్ పరిష్కారం కాలేదు.

రిటైరైన దాదాపు పదినెలల తర్వాత నాకు పెన్షన్ నిర్ణయించారు. అందులో తప్పు దొర్లింది. ఆ తప్పు సవరించమని ఎన్నో విజ్ఞప్తులు పంపుకొన్నాను. ఈలోగా 1976 రివైజ్డ్ స్కేళ్ళు వర్తింపజేశారు. దాని ప్రకారం నా స్కేలు సవరించి, తిరుగా ఆ తీరాని కనుగుణంగా పెన్షన్ మంజూరు కావల్సివుంది. ఎన్నిసార్లు మొరబెట్టుకున్నా అరణ్యరోదనమే అయింది. హైదరాబాదులో ముఖ్యమంత్రి కంప్లెయింట్ సెల్ కూడా పంపుకున్నాను. వారి ఎండార్స్‌మెంట్ నెం. 738. తే 11-6-81 ద్వారా తక్షణం నా విషయం పరిష్కరించమని పుత్తర్వులు వచ్చాయి. ఆ ఉత్తర్వులు వచ్చి యిప్పటికి ఐదు...

— కొరవి కి వ చేసేలా



# WANTED DIPLOMA HOLDERS

1. LME. 2. LEE. 3. DCP.

APPLY IMMEDIATELY

WEBERS INDOCOMMERCE,
POST BAG NO 1
J. V. MUNICIPAL BUILDINGS,
TRUNK ROAD : NELLORE-1.





ఫోన్ : 446, 438

నన్నకారు రైతులపాలిటి వరప్రసాదిని

మిట్సుబిషి పవర్ టిల్లర్

— అమ్మకం మరియు సర్వీస్‌లకు —

ఇండస్ట్రియల్ ఇంజనీర్స్
(ఆథరైజ్డ్ డీలర్స్)
ఆర్. ఆర్. స్ట్రీట్ — నెల్లూరు.


## సంస్మరణ ●●●

1974 సంవత్సరం
నవంబర్ 11 తేదీన
మమ్ములనందరినీ
దుఃఖసాగరమున
ముంచి
దివంగతులైన

టి. వి. రమణారెడ్డి
గారికి

శ్రద్ధాంజలి ఘటిస్తూ—



—కుటుంబ సభ్యులు

## శుభాకాంక్షలు



నా సోదరుడు
నగరకంటి సుబ్బారావు
విదేశీ పర్యటన విజయవంతముగా పూర్తిచేసుకొని
తిరిగి వచ్చిన సందర్భంలో నా హృదయపూర్వక శుభాకాంక్షలు
నగరకంటి రాధాకృష్ణమూర్తి, సోదరుడు

# ఊరి పేరు కోసం రక్తపాతం!

## జిల్లావార్తలు

బ్రహ్మదేవం వద్ద సాగుతున్న జంగాల కండ్రిగలో రైటింగులు, రక్తపాతాలు నిత్యకృత్యాలైపోయాయి.

ఈ పూరి జంగాలదే; 150 కుటుంబా లున్నాయి. కొత్తగా ఆరు కాలనీలు రెడ్ల కుటుంబాలు, ముస్లిం ఇతర కులాల కుటుంబాలు కొద్దిగా వున్నాయి. కొత్తగా చేరిన రెడ్లు జాముర్ని గ్రామానికి జంగం పేరు రావడం నామోషీ అనుకున్నారేమో, 'అశోక్ నగర్' అని పేరు పెట్టారు; జంగాలు దాన్ని పెరికిపారేశారు. అప్పుడు ప్రారంభమైన ద్వేషాలు తరచు రైటింగులకు దారితీసి

## జంగాలకండ్రిగను 'అశోక్ నగర్'గా మార్చారు- అది ఇరువర్గాల వైషమ్యాగ్నికి ఆజ్యంపోసింది!

మొన్న 1 తేది గ్రామాన్ని రక్తపాతంతో ముంచివేసింది.

ఫ్లాంలో పశువులువదడం, దొడ్డికి పోవడం లేదా అట. వాకాటి ప్రభాకర రెడ్డి ఇంటిముందు జంగాలు పాయఖానా చేయించారట. గొడ్డళ్ళ గిడ్డళ్ళతో వారిని దాడిచేశారట. అంతలో ప్రభాకరరెడ్డి తమ్ముడు వెంకటేశ్వరరెడ్డికి తల వగిలి మెదడు బయటకువచ్చింది. అతనిని మద్రాసుకు తరలించారు. అతను బ్రతకడం కష్టమని. బ్రతికినా జీవచ్ఛవంలా పరిస్థితులు ఉండవచ్చునని వైద్యుల అభిప్రాయం. ప్రభాకరరెడ్డి పార్టీలో మొత్తం 11 మంది గాయపడ్డారు; అందులో అతని తల్లి కూడా వుందట. జంగాలకు జంగాంతో


# నేలటూరు దౌర్జన్యం- ఎవరి ప్రోత్సాహం?

నేలటూరులో పార్టీల రాజకీయాలు అడుగు తొక్కుతున్నాయి.

కొద్ది రోజుల క్రితం గ్రామం రీబిన విషయంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. కొత్తగా ఏర్పడిన సమితి అధ్యక్షుని ఇవ్వడమే. కొత్తగా ఏర్పాటుచేసిన సమితి అధ్యక్షుని ప్రత్యర్థిగా వి. డి. ఓ. రెక్క తెరింది. వని కొనసాగించారట. అధికారం కొందరిని అందలమెక్కిస్తుంది. అవినీతిని పోషిస్తుంది.

ఆ చీలికలు, ఆ చిటపటలు అట్లనే కొనసాగుతున్నాయి. పంచాయితీలో పాత సర్పంచ్ ఈపూరు శేషారెడ్డి ఓటమికి ప్పించి మరొక వర్గం సర్పంచ్‌గా గెలిచారు. ఈయన ఎం. ఎల్. ఎ. గారి వర్గీయుడు.

—కొరవ 12 వ పేజీలో




# వింజమూరులో మెదడువాపు- ఇద్దరిచావు?

మన జిల్లాకుకూడా మెదడువాపు వ్యాధి వ్యాపించిందా? ఏమో; అవునని కాని, కాదని గాని తేల్చిచెప్పడానికి లేనట్లుంది పరిస్థితి.

పదిహేనురోజుల క్రితం వింజమూరులో ఇద్దరు పసిపిల్లలు చనిపోయారు. ఇద్దరూ ఐదారేళ్ళ బిడ్డలు. వీరి మరణానికి కారణం మెదడువాపువ్యాధి అని అనుమానిస్తున్నారు. అది మెదడువాపు వ్యాధి అయిందీ, లేక మెనింజైటిస్ అయిందీ తేల్చి చెప్పడానికి వీల్లేకుండా వుందని ఆరోగ్యశాఖాధికారులంటున్నారు. ఇద్దరికీ జబ్బు చేస్తూనే, ఒకర్ని నెల్లూరు టి. సి. హాస్పిటల్‌కు, మరొకర్ని ఆత్మకూరు ఆస్పత్రికి తీసుకపోయారట. ఇద్దరూ నాలుగైదు రోజుల తర్వాత చనిపోయారట.

డి. ఎం. ఓ. శ్రీ వెంకట్రాయుడు ఇతర ఆరోగ్యశాఖాధికారులు వింజమూరువెళ్ళి గ్రామస్థులకు జాగ్రత్తలు చెప్పి, ఈవ్యాధి వ్యాపించకుండా నివారణ చర్యలు తీసుకోవట్లు చేసివచ్చారు.

అది మెదడువాపువ్యాధో కాదోగాని, మా జాగ్రత్తలో మరింత ఇదంమంచిది.

చెల్పులకు ఈరం గృంలో ఎన్నికలెప్పుడు జరిగాయో తెలియడ లేదు.

ఈ గ్రామపార్టీల్లో జంగాలకు మొదట వి. వి. శేషారెడ్డిగారి మద్దతు వుండేదట. ఆయన కొంతకాలం క్రితం తన మద్దతును ఉపసంహరించుకున్నారట. ఆయన స్థానాన్ని మారిన్నమలు ఆక్రమించుకున్నారట. దాని పరిణామం ఈ రక్తపాతం.

రూరల్ సి ఐ. శ్రీ మునిరత్నం, ఆయన సిబ్బంది ఈ విషయంలో నేరాలు, ప్రతిసందర్భంలో శ్రద్ధగా, సమర్థంగా వ్యవహరిస్తున్నారు.

అల్లూరుకు బస్సు

35 వేల జనాభా కలిగి తాలూకా కేంద్రం అయిన అల్లూరులోనే పంచాయితీ ప్రాముఖ్యత కలిగిన పంచాయి గ్రామం అల్లూరు కేంద్రంగా ఎన్నికై

—కొరవ 8 వ పేజీలో

# రజతోత్సవాలా- సర్కారువారి మొక్కుబడులా?

మళ్ళీ పెళ్ళిమాదిరి రెండవసారి జరుపు తున్న ఆం. ప్ర. అవతరణ రజతోత్సవాలనే సర్కారు సంబరాలను రెవెన్యూ మంత్రి శ్రీ ఎం. జనార్ధనరెడ్డి 1 తేది సాయంత్రం టౌను హాల్ లో ప్రారంభించారు. అయితే ఇవి మళ్ళీ పెళ్ళికాదట; పదహారురోజుల పండుగలాంటివని జనార్దనరెడ్డి వ్యాఖ్యానించారు. పదుం, కోరవ మనలేదు.

పోనీ ఈపండుగనైనా వేడుకగా జరిపారంటే అదీలేదు. విరుదెంత విస్తారంగా జరిగాయో, ఇప్పుడూ అంత నిస్తేజంగా నిర్వహించారు. ఒకరాష్ట్రం రజతోత్సవాలు, అందునా దశాబ్దాల ఆందోళన తర్వాత, అమరజీవుల ఆత్మత్యాగంతో అవిర్భవించిన రాష్ట్రం పాతికేళ్ళపండుగ ఎంతవేడుకగా, ఉత్సాహకరంగా, ఉత్తేజకరంగా జరగాలి? అప్పుడుగాని, ఇప్పుడు గాని ఈ రజతోత్సవాల జనంతో సంబంధంలేకుండా, కేవలం అధికారుల మొక్కుబడి మాదిరి జరుగుతున్నాయి. కాకపోతే, రెవిన్యూ కమిషన్మెంటు, జర్నలిస్టుల సంబరాలయినా జరుగుతున్నాయి.

సభలు- సమావేశాలు

కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆవరణలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌తో రజతోత్సవాలు ప్రారంభమైనాయి. దీనికి రెవిన్యూమంత్రి జనార్దనరెడ్డి రిబ్బను కత్తిరించారు. ఈ ఎగ్జిబిషనులో, అభ్యుదయ పథంలో నెల్లూరుజిల్లా అని నామకరణం చేశారు. ఇంటిపేరు కస్తూరివారు, ఇంట్లో

—కొరవ 12 వ పేజీలో


## కృతజ్ఞతలు

గండవరం కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలలో మంచిని ఆదరించి నామీద ఎంతో విశ్వాసముంచి, నా వర్గ సభ్యులను గెలిపించిన సంఘసభ్యులకు, గండవరం, పెయ్యలపాలెం గ్రామ ప్రజలకు, శ్రేయోభిలాషులకు, ముస్లిం సోదరులకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ సొసైటీ అభివృద్ధికి నిరంతరం కృషిచేయగలనని మనవిచేసు కుంటున్నాను.

సదా మీ అభిమానాన్ని కోరే
మున్సబు శీనయ్య
గండవరం



ఆర్. సి. 3135/81 తేది 22.10.81

నెల్లూరు మునిసిపాలిటీ

## టెండరు నోటీసు

1981-82 సంవత్సరమునకు నెల్లూరు పురపాలక సంఘమునకు స్టేషనరీ మరియు టైపురైటింగ్ సామానులు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు తేది 18.11.81 సాయంత్రము 4 గంటలలోగా స్వీకరించబడును. శ్రీ కమీషనరు గారిచేగాని లేక వారి అనుమతిపొందిన వారిచేగాని వచ్చిన టెండర్లు అదే రోజు సాయంత్రం 5 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో మున్సిపల్ ఆఫీసునందు తెరువబడును. టెండరు పెట్టదలచువారు 17.11.81 తేది గాని అంతకు ముందు ఈ క్రింద నిర్ణయించిన టెండరు డిపాజిట్టు, టెండరు పెద్యూలు ఖరీదు చెల్లించి షెడ్యూలు పొందవచ్చును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకోవచ్చును

సూచిక 1. 1. కాంపిటెంటు మున్సిపాలిటీలో వారి టెండర్లు నిరాకరించబడును.
2 అన్ని అంశములకు రేట్లు వేయవలయును. అట్లు వేయనిచో వారి టెండర్లు నిరాకరించబడును

| వ. నెం. | వివరము | టెండరు షెడ్యూలు ఖరీదు | టెండరు డిపాజిట్టు |
| --- | --- | --- | --- |
| 1 | స్టేషనరీ మరియు టైపురైటింగ్ సామానుల సరఫరా చేయుటకు | రూ 10/- తేది 17.11.81 | రూ. 500/- తేది 18.11.81 |
| 2. | టెండరు దాఖలు చేయు ఆఖరు | తేది 18.11.81 | |
| 3 | టెండరు తెరచు | తేది 18.11.81 సాయంత్రం 5 గంటలకు | |

ఈ. దామోదర్ రెడ్డి
కమీషనరు

# నాగిరెడ్డి నిజంగానే విజయాధినేత

అక్టోబరు 17 తేది సాయంకాలం తాజ్ కోరమాండల్ హోటల్లో మద్రాస్ ఫిల్మ్ ఫాన్స్ కోటరీస్ట్ వారు విజయాధినేత నాగిరెడ్డిని గౌరవించారు.

ఆనాటిసభకు తమిళనాడు సమాచార శాఖ మంత్రి ఆర్. ఎం. వీరప్పన్ అధ్యక్షత వహిస్తూ "మనమంతా నాగిరెడ్డిగారిని ఎట్లా జీవించాలో మాత్రమే గాక, ఎట్లా పని చేయాలో కూడా నేర్చుకోవాలి. సేవ చేయడమే దేవుని సేవగా భావించే నాగిరెడ్డి ప్రముఖవ్యక్తి" అంటూ కోటరీస్ట్ వారి బెస్ట్ "ఫిల్మ్ మేకర్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ 1981" ని సమర్పించారు.

ఆ అవార్డు ఇందుకిస్తున్నదీ వివరిస్తూ కోటరీయన్ డి. రామానాథం, నాగిరెడ్డి ప్రాచీన సంస్కృతిని అధునాతన సాంకేతిక విజ్ఞానాన్ని అభిమానించేవారు; ప్రింటింగ్ లో బాలల సాహిత్యప్రచురణలో ప్రముఖులు. ఫిలింపరిశ్రమ మార్గదర్శి అన్నిటా నాయకుడు అని వివరించారు.

తనకు జరిగిన గౌరవానికి నాగిరెడ్డి సమాధానమిస్తూ నాకు కొన్ని నియమ నిబంధనలున్నాయి. నేను ఏ పని చేసినా దీక్షతో కష్టపడి చేస్తాను. నా చేతకానిది కాని, పనులు లేని పనికిరాని చేసే కర్మం కాదువారి. నా విజయమంతా అదృష్టంవల్ల కలిగిందే! అని చెప్తూ జీవితంలో అడుగు పెట్టినా అనుభవించిన కష్టాలు, స్వాతంత్ర్య సమరంలో తన పాత్ర, యాదృచ్ఛికంగా సినిమారంగ ప్రవేశం చేయడం మొదలైన విషయాలను వివరించారు.

## సినిమా * కొలను బ్రహ్మానందరావు

### నెహ్రూ సినిమాకై పోటీ!

నెహ్రూ జీవితాన్ని తెరకెక్కించాలని చాలామంది ఆసక్తి చూపుతున్నారు. మన దేశంలోనే కాదు విదేశీయులు కూడా ముందుకు వస్తున్నారు. ఇంతకు ముందు రష్యాదేశం మన దేశ సమాచారశాఖ సంయుక్తంగా నెహ్రూ జీవితాన్నిగురించి ఒక చిత్రాన్ని నిర్మించాలనుకున్నారు. ఈ విషయాలను చర్చించేందుకు రష్యానుంచి చిత్రోత్సవ బృందం ఢిల్లీ కేగారు. మనదేశం తరపున ప్రముఖ దర్శకుడు శ్యాంబెనెగల్, రష్యా డైరెక్టర్ అల్టోవ్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తారు.

ఇదికాక చెకొస్లొవేకియాదేశం నెహ్రూ జీవితాన్ని తెరకెక్కించాలనే యోచనలో ఉంది. ఇదొక కథాచిత్రం. దాదాపు ఒకటిన్నరగంటసేపు ఈచిత్రం తెరమీద నడుస్తుంది. ఈచిత్రానికి కథను చెకొస్లొవేకియా కథకుడు జిరి డెక్కు-యిన్స్ సమకూరుస్తారు. ఆయన ఇటీవల ఢిల్లీవచ్చి నెహ్రూకు సంబంధించిన వివరాలను సేకరించివెళ్ళారు.

చెకొస్లొవేకియాలో నివసిస్తున్న ఒక ఇండియన్ డాక్టర్ కు ఆదేశపుత్రితో సంబంధం వుంది. ఈ ఇద్దరూకలసి నెహ్రూ జీవితాన్ని పరిశోధించాలనుకోవటంతో ఈ చిత్రకథ ప్రారంభమవుతుంది.

ఈ రెండూగాక జవహర్లాల్ నెహ్రూ దీక్షదృష్టి అనేపేరున కేంద్ర సమాచార శాఖ నిర్మించింది. ఇది నవంబరులో విడుదలవుతుంది.

### నవంబరు 14 నుంచి బాలల చలనచిత్రపోటీ

నవంబరు 14 నుంచి 23 వరకు మద్రాసులో బాలల చలనచిత్రోత్సవం జరుగుతుంది. ఈ ఉత్సవంలో అనేక విదేశీచిత్రాలు పాల్గొంటున్నాయి. వీటిలో ఉత్తమచిత్రాన్ని ఎన్నుకునే జ్యూరీసభ్యులనుకూడా దేశంలోని ఒక్కొక్క రాష్ట్రం నుంచి కొంతమంది బాలబాలికలనుంచి ఎన్నుకుంటారు.

### 'శంకరాభరణం' గోల్డెన్ డిస్క్

ఒక చిత్రంలోని పాటలరికార్డు యాభై వేలకుమించి అమ్ముడయితే సిల్వర్ డిస్క్ ని స్తారు. లక్షకుపైగా అమ్ముడయితే

—కొరవ 18వ పేజీలో

## ప్రశ్నలు-జవాబులు

జె. ఇ. చంద్రకుమార్ తెరవి

కృష్ణతో జయసుధ నటించబోతుందా? రియలా రీలా?

* రియలే.

కె. వి. లక్ష్మి నెల్లూరు

నటి సుహాసిని నగ్నతార కావడానికి కారణం?

* మంచి వేషాలు ఎవరూ ఇవ్వకపోతే ఏం చేస్తుంది పాపం!

ఎ. సరోజ సౌత్‌రాజాపాలెం

ఎన్.టి.ఆర్.కు జాబురాస్తే అందిస్తారేమండీ! ఆయన ప్రస్తుత తిరునామా?

* మీలాగా ఆయనకు జాబులు రాసేవారు వేలమంది వుంటారు. అందరికీ ఆయన రాయగలరా? దీనికోసం వ్యక్తిగతంగా ఆయన ఏ ఉద్యోగినీ నియమించలేదు. ఎన్.టి.ఆర్. ప్రస్తుత తిరునామా 291, మౌబ్రేస్‌రోడ్, మద్రాసు-18.

—కొరవ 13 వ పేజీలో

# కంచెలు మేస్తున్న చేలకు మంచి దర్పణం!

## అంతం కాదిది ఆరంభం

గిద్దలూరు గోపాలరావు

భారత దేశానికి స్వాతంత్ర్యంవచ్చి ముప్పైనాలుగు సంవత్సరాలు గడిచింది.

అయినా_

ప్రజాస్వామ్యం గోడున ఏడుస్తూవుంది. బలహీనవర్గాల్లో వర్ణాని సంసారాలు చితికి పోతున్నాయి. దైన్యమనేదువ్వని కన్య కొని పిశాచానికి ప్రతీకలుగా పేవ్‌మెంట్లపై యింకా అలమటిస్తున్నాయి వేలాది మూగజీవులు. అధికారదర్పంతో అరాజకశక్తులు విర్రవీగుతూ, నీతికి సమాధులు నిర్మిస్తూ అవినీతికి శంకుస్థాపనలు జరుపుతున్నారు. అమ్మాయిలేదయిన స్త్రీ నగ్నరూపం మత్తెక్కి-వసంతం కొట్టనదెబ్బసు మహాకావ్యదయాన్ని బలికోరుతూవుంది.

దీనికంతటికీ కారణం కంచేచేనుమేయడం. పదవుల్లోవున్న మేధావులు తమ మేధను రసాయనంలో మరగించి, కరిగించి స్వార్థాన్ని సైకాలరూపంలో అచ్చుగా పోయడం.

ఈ భయంకర స్వరూపం సమగ్రస్వరూపమే, మహిళాదర్శకురాలు విజయనిర్మల దర్శకత్వంలో శ్రీ విజయకృష్ణా మూవీస్ సంస్థ నిర్మించిన "అంతంకాదిదిఆరంభం" చిత్రం.

కన్వర్‌లాల్ పేరుగాంచిన దొంగ. అతని అనుచర సింహగర్జన. అయినా అతనికి దైవతత్పరత; ఇతనిద్వారా దోపిడిముఠా ఆరాటిసే క్లిష్టమైనకార్యాన్ని విజయ్ అనే నిస్వార్థ, అర్ధ పోలీసు ఇన్‌స్పెక్టరుకు అప్పగిస్తారు మరో విజయ కి పోలీసు ఆఫీసరు. విజయ్‌కు కన్వర్‌లాల్ రూపురేఖలు వుండడంతో కన్వర్‌లాల్ వేషంలో దోపిడిముఠా బంగారులోనుకోకి అడుగుపెడ్తాడు విజయ్. వారి రహస్య స్థానాలను ఫోటోలుతీస్తాడు.

వివాహంపేరుతో అమ్మాయి విలాసపురుషుల ఆనందానికి రంగులతెచ్చే వదలిన విజయ్ చెల్లెలు కాకతాళీయంగా విజయ్‌కే విలాసవస్తువుగా తీసుక రాబడు

- కొరవ 13 వ పేజీలో







